# ANDHRA PRADESH – COMMON EXAMINATIONS 2015-2016
## SUMMATIVE ASSESSMENT – III , APRIL - 2016
## GENERAL SCIENCE , Paper – I

(Physical Sciences)
(Telugu Version)

**Time: $2\frac{1}{2}$ Hours** | **Parts A and B** | **Maximum Marks : 50**

# Class-09 - QUESTION PAPER ANALYSIS

గుప్పెడు అక్షరాలను నీ అందాలపై చల్లితే
ఆశ్చర్యం !
అవి కవితలయ్యాయి. అన్నారొక కవి.

7 గా చూడబడే 6 అంకెలను
ప్రశ్న పత్రం పై అలా విసిరితే
ఇంకేముంది
అవి గ్రేడులవుతున్నాయి మరి.
అన్నట్లుంది.

ఆంధ్ర ప్రదేశ్ – సంగ్రహణాత్మక మూల్యాంకనం – 3
ఫిజికల్ సైన్స్ ప్రశ్న పత్రాన్ని చూస్తే.......................

ఏ ప్రశ్న ఏ సామర్థ్యం క్రిందకు ఇచ్చారో , ఎందువల్ల ఇచ్చారో తెలుసుకోవడానికి వారం పట్టుద్ది. -- అన్నట్టు ఉంది.

ప్రశ్నా పత్రం పై మిశ్రమ స్పందన ఉంది.

**60% మంది ఉపాధ్యాయులకు ఇది సులభంగా అనిపించి ఉండవచ్చు.**
**20% మందికి ఫరవాలేదు అని అనిపించి ఉండవచ్చు.**
**20% మందికి కఠినమైనదిగా అనిపించి ఉండవచ్చు.**
ఒక బ్లూ ప్రింట్ తయారు చేసుకోవడం ద్వారానే ఇలాంటి ప్రశ్నా పత్రం ఇవ్వడం సాధ్యపడుతుంది.
అయితే సి.సి.ఇ. నిబంధనల మేరకు ఇవ్వబడిన బ్లూ ప్రింటును ఆధారంగా చేసుకుని ప్రశ్నలు ఎన్ని ఇవ్వాలి? ఏ సంఖ్య గల ప్రశ్న స్థానంలో ఇవ్వాలి ? అ నేది ముందుగా నిర్ణయింపబడినట్లు, ప్రణాళిక తయారు చేసుకుని ప్రశ్న పత్రం తయారు చేసినట్లు స్పష్టంగా కనబడుతుంది.

కానీ ఆ తర్వాత ప్రశ్నలను కేటాయించడంలో ఏవైనా ప్రశ్నలను ముఖ్యమైనవిగా భావించడం మూలంగా లేక విద్యార్థులకు అనుకూలంగా ప్రశ్నలు ఇవ్వడం కోసం అయినా కావచ్చు ....
సామర్థ్యాల కేటాయింపు సక్రమంగా జరగలేదు.

ఏ ప్రశ్న ఏ సామర్థ్యం క్రిందకు వస్తుందో నాకు కూడా ఇప్పటికీ సందేహంగా ఉంటుంది. కొన్ని ప్రశ్నలను చూసినపుడు.
నాకున్న అవగాహనతో ఈ ప్రశ్నల కు సరియైన సామర్థ్యాలను కేటాయించే ప్రయత్నం చేస్తున్నాను. పొరపాట్లు ఉండి ఉండవచ్చు.
పూర్తి ప్రామాణికత ఉండక పోవచ్చును.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com

**ప్రశ్నలు వాటి సామర్థ్యాలను పరిశీలిద్దాం:**

| ప్రశ్న సంఖ్య | ఇవ్వబడిన సామర్థ్యం | నిజంగా ఈ ప్రశ్న చెందదగిన సామర్థ్యం | కారణం | కేటాయించబడిన మార్కులు |
|---|---|---|---|---|
| **1** | AS-1 | AS-1 | అవగాహన | **1** |
| **2** | AS-2 | AS-2 | పరికల్పన | **1** |
| **3** | AS-3 | AS-3 (AS-1/ AS-5) | ప్రయోగం | **1** |
| **4** | AS-4 | AS-1 | సమస్య | **1** |
| **5** | AS-1 | AS-2 | పరికల్పన | **2** |
| **6** | AS-1 | AS-2 | ప్రశ్నించుట | **2** |
| **7** | AS-2 | AS-1 | వివరించుట | **2** |
| **8** | AS-4 | AS-1 | సమస్య | **2** |
| **9** | AS-4 | AS-1 | కారణం | **2** |
| **10** A | AS-1 | AS-1 | సమస్య | **4** |
| **10** B | AS-1 | AS-1 | అవగాహన/సమస్య | **4** |
| **11** A | AS-6 | AS-3 | ప్రయోగము | **4** |
| **11** B | AS-6 | AS-3 | ప్రయోగము | **4** |
| **12** A(i) | AS-3 | AS-1 | అవగాహన సమస్య | **2** |
| **12** A(ii) | AS-3 | AS-2 | పరికల్పన | **2** |
| **12** B | AS-3 | AS-1 | అవగాహన | **4** |
| **13**A | AS-5 | AS-5 | గ్రాఫ్ గీయుట | **4** |
| **13** B(i) | AS-5 | AS-5 | పటం గీయుట | **3** |
| **13** B(ii) | AS-5 | AS-1 | కారణం | **1** |
| **14** | AS-1 | AS-1 | గుర్తించుట | ½ |
| **15** | AS-1 | AS-1 | అవగాహన | ½ |
| **16** | AS-1 | AS-1 | అవగాహన | ½ |
| **17** | AS-1 | AS-1 | అవగాహన | ½ |
| **18** | AS-1 | AS-1 | సమస్య | ½ |
| **19** | AS-1 | AS-1 | అవగాహన | ½ |
| **20** | AS-1 | AS-1 | అవగాహన/కారణం | ½ |
| **21** | AS-1 | AS-1 | అవగాహన/సమస్య | ½ |
| **22** | AS-1 | AS-1 | అవగాహన | ½ |
| **23** | AS-1 | AS-1 | సమస్య | ½ |
| **24** | AS-1 | AS-1 | గుర్తించుట | ½ |
| **25** | AS-1 | AS-1 | అవగాహన | ½ |
| **26** | AS-1 | AS-1 | సమస్య | ½ |
| **27** | AS-1 | AS-1 | అవగాహన | ½ |
| **28** | AS-2 | AS-1/AS-3 | ప్రయోగం | ½ |
| **29** | AS-2 | AS-3 | కృత్యం | ½ |
| **30** | AS-3 | AS-4 | సమాచారం | ½ |
| **31** | AS-3 | AS-4 | సమాచారం | ½ |
| **32** | AS-4 | AS-1 | అవగాహన | ½ |
| **33** | AS-4 | AS-1 | అవగాహన | ½ |

nagamurthy.weebly.com
nagamurthy.weebly.com

### సామర్థ్యాల వారీగా మార్కుల కేటాయింపు :

| సామర్థ్యం | ప్రశ్న పత్రం ప్రకారం ప్రశ్నల సంఖ్యలు | మార్కుల మొత్తం | శాతం | నిజానికి కేటాయించబడిన ప్రశ్నల సంఖ్యలు | మార్కుల మొత్తం | శాతం |
|---|---|---|---|---|---|---|
| AS-1 | 1,5,6,10, 14 - 27 | **16** | **40%** | **1,4,7,8,9,10,12, 14-27, 32,33** | **24** | **60%** |
| AS-2 | **2,7,28,29** | **4** | **10%** | **5,6** | **4** | **10%** |
| AS-3 | **3,12,30,31** | **6** | **15%** | **3,11,28,29** | **6** | **15%** |
| AS-4 | **4,8,9,32,33** | **6** | **15%** | **30,31** | **1** | **2½%** |
| AS-5 | **13** | **4** | **10%** | **13** | **4** | **10%** |
| AS-6 | **11** | **4** | **10%** | **** | **0** | **0%** |
| | | | | | | |

సి.సి.ఇ. నియమాల ప్రకారం ఒక ప్రశ్న పత్రంలో

**అవగాహనకు 40% కేటాయింపవలసి ఉండగా 60% మార్కులు కేటాయించడం జరిగింది.**

**సమాచారం/ప్రాజెక్టులకు 15% కేటాయింపవలసి ఉండగా కేవలం 2½% మార్కులు కేటాయించడం జరిగింది.**

**సౌందర్యాత్మక స్పృహ/నిజ జీవిత వియోగం నకు 15% కేటాయింపవలసి ఉండగా ఒక్క శాతం కూడా కేటాయించలేదు.**

**ఏ ప్రశ్న ఏ సామర్థ్యం క్రిందకు వస్తుందో ప్రశ్న పత్రం లో సరిగా కేటాయించనపుడు అయా సామర్థ్యాల వారీగా ఒక్కో ప్రశ్నకు విడి విడిగా మార్కులను వేయడం, ఏ విద్యార్థి ఎన్ని పాయింట్లు సాధించాడో చూడడం ఓ రకంగా హాస్యాస్పదంగా ఉంటుందేమో!**

అసలు సమస్య ఏమిటంటే , ఇపుడు

ప్రశ్న పత్రం లో తప్పుగా ఇవ్వబడిన సామర్థ్యాల ఆధారంగా విద్యార్థులకు మార్కులను కేటాయించవలెనా?

**అలా అయితే ఎ.పి.ఆర్.జె.సి. ఎగ్జామ్ వ్రాసిన విద్యార్థి , పాలిటెక్నిక్ ఎగ్జామ్స్ ఫలితాలను విడుదల చేసినపుడు తన హాల్ టుకెట్ నెంబరును వెతుక్కున్నట్లు అవుతుందేమో! కదా!**

**లేదా**

**సరైన సామర్థ్యాల ప్రకారం విద్యార్థులకు మార్కులను కేటాయించవచ్చా?!**

**అలా కేటాయింస్తే కనీసం ఓ సామర్థ్యం లోనైనా సున్నకు సున్న తెచ్చుకుని తరగతిలో ఉండే అందరూ వంద శాతం మార్కులను, ఎ1 గ్రేడును పొందుతారని ఆశ. ఈ ఫలితాలతో ఈ సంవత్సరం సంతృప్తిగా బోధించామన్న తృప్తి కలుగగలదు ఉపాధ్యాయులకు.**

**ఇంకా**

**కొన్ని ప్రశ్నలలో రెండు లేదా మూడు ఉప ప్రశ్నలు ఇవ్వబడినాయి. అందులో ఒక చిన్న ప్రశ్న ఒక సామర్థ్యానికి చెందినది అయితే రెండవ చిన్న ప్రశ్న మరో సామర్థ్యానికి చెందినది అయి ఉన్నది. అయినప్పటికీ ఆ ప్రశ్న మొత్తాన్ని ఒకే సామర్థ్యంగా పరిగణించడం జరిగినది. అది సమంజసంగా లేదు.**

**NAGA MURTHY- 9441786635**
**Contact at : nagamurthysir@gmail.com**
**Visit at : nagamurthy.weebly.com**

అయితే పాఠ్యాంశాల వారీగా మార్కులను సమంగా కేటాయించడంలో ఈ ప్రశ్న పత్రం కొంత సఫలం అయిందని చెప్పుకోవచ్చు. అయినప్పటికీ సమంజసంగా లేదని చెప్పుకోవచ్చు.

**PHYSICS:**

| CHAPTER / MARKS | 4 | 2 | 1 | ½ (PART-B) | TOTAL |
|---|---|---|---|---|---|
| 2 | 1(13A) | 1(8) | | 4(14,16,26,28) | 8 |
| 3 | 1(11B) | | | | 4 |
| 7 | | 2(5,9) | | 2(18,30) | 5 |
| 8 | 1(11A) | | 1(3) | 2(20,32) | 6 |
| 9 | 1(10A) | | | 1(22) | 4½ |
| 10 | 1(10B) | | 1(1) | 1(24) | 5½ |
| *Number in bracket indicates question number | | | | | 33 |

**CHEMISTRY:**

| CHAPTER / MARKS | 4 | 2 | 1 | ½ (PART-B) | TOTAL |
|---|---|---|---|---|---|
| 1 | 1(12B) | | | 43(15,23,25,29) | 6 |
| 4 | | 2(6,7) | 1(2) | 1(17) | 5½ |
| 5 | 1(12A) | | 1(4) | 3(19,27,31) | 6½ |
| 6 | 1(13B) | | | 2(21,33) | 5 |
| *Number in bracket indicates question number | | | | | 23 |

అయితే ప్రశ్న పత్రం తయారీ నిబంధనల ప్రకారం ప్రశ్నల గరిష్ట కేటాయింపు విషయంలో .....

**1** మార్కు ప్రశ్నలు **4** ఇవ్వాలి- **2** ఫిజిక్స్ నుండి **2** కెమిస్ట్రీ నుండి రావాలి. అనగా ఫిజిక్స్ **2** మార్కులు కెమిస్ట్రీ **2** మార్కులు

**2** మార్కుల ప్రశ్నలు **5** ఇవ్వాలి- **2** ఫిజిక్స్ నుండి **3** కెమిస్ట్రీ నుండి రావాలి. అనగా ఫిజిక్స్ **4** మార్కులు కెమిస్ట్రీ **6** మార్కులు

(లేదా) **3** ఫిజిక్స్ నుండి **2** కెమిస్ట్రీ నుండి రావాలి. అనగా ఫిజిక్స్ **6** మార్కులు కెమిస్ట్రీ **4** మార్కులు

**10** వ ప్రశ్న - **2** ఫిజిక్స్ నుండి రావాలి. అనగా ఫిజిక్స్ **8** మార్కులు

**11** వ ప్రశ్న - **2** కెమిస్ట్రీ నుండి రావాలి. అనగా కెమిస్ట్రీ **8** మార్కులు

**12** వ ప్రశ్న - **1** ఫిజిక్స్ నుండి **1** కెమిస్ట్రీ నుండి రావాలి. అనగా ఫిజిక్స్ **4** మార్కులు కెమిస్ట్రీ **4** మార్కులు

**13** వ ప్రశ్న పటం - **1** ఫిజిక్స్ నుండి **1** కెమిస్ట్రీ నుండి రావాలి. అనగా ఫిజిక్స్ **4** మార్కులు కెమిస్ట్రీ **4** మార్కులు

బిట్స్ **(20)** - **10** ఫిజిక్స్ నుండి **10** కెమిస్ట్రీ నుండి రావాలి. అనగా ఫిజిక్స్ **5** మార్కులు కెమిస్ట్రీ **5** మార్కులు

**మొత్తం మీద ఫిజిక్స్ నుండి కనిష్టంగా 27 మార్కులు గరిష్టంగా 29 మార్కులకు ప్రశ్నలను ఇవ్వాల్సి ఉంది. కానీ 33 మార్కులకు ఇవ్వబడినవి.**

**మొత్తం మీద కెమిస్ట్రీ నుండి కనిష్టంగా 27 మార్కులు గరిష్టంగా 29 మార్కులకు ప్రశ్నలను ఇవ్వాల్సి ఉంది. కానీ 23 మార్కులకు ఇవ్వబడినవి.**

**33 - 23 ఈ తేడా సమంజసంగా అనిపించలేదు.**

అంటే **410** వ ప్రశ్న లో ఇవ్వాల్సిన రెండు ప్రశ్నలు ఫిజిక్స్ నుండి ఇచ్చారు. వెంటనే

**11** వ ప్రశ్న లో కూడా రెండు ప్రశ్నలు ఫిజిక్స్ నుండి ఇచ్చారు.

ఇక ప్రశ్నల సరళిని పరిశీలిస్తే ......

**6** వ ప్రశ్న : టింక్చర్ అయోడిన్ సంయోగ పదార్థమా? మిశ్రమమా? అనే సందేహం కలిగితే ఏ ప్రశ్నలు అడుగుతావు?
అని అడిగినపుడు రెండు ప్రశ్నలను వ్రాయమని అడిగి ఉంటే వాగుండేది.
నాలుగు ప్రశ్నలు వ్రాయమనడం వల్ల ఏ ఏ ప్రశ్నలు వ్రాయాలో ? అని తలలు పట్టుకున్నట్లయింది.
ఏదో ఒక దానికి మార్కులు కేటాయిద్దాం అంటే? ఏది వ్రాసినా ఒకటేలే అనే భావన విద్యార్థులకు ఏర్పడుతుంది.

**13** వ ప్రశ్న: తాబేలు, కుందేలు పరుగు పందెంలో విశ్రాంతి తీసుకున్న తర్వాత వాటి చలనాల గురించి గానీ, అవి ఎంత సమయాలలో చేరుకున్నాయని గానీ ఇవ్వక పోవడం వల్ల విద్యార్థులు సందిగ్ధతకు లోనవ్వవచ్చు. పూర్వపు వేగాలతో పరుగును కొనసాగించాయి అనే పదం వాడి ఉంటే అర్థవంతంగా ఉండేదేమో అని అనిపించింది.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com

ఇక మిగిలిన ప్రశ్నలన్నియు చాలా చక్కగా ఉన్నాయి.

సులభంగా కూడా ఉన్నాయి.

అయితే ముద్రణా దోషాలు, మరియు పేజి నందు మార్జిన్ లేదా అలైన్‌మెంటు సరిగా లేనందు వల్ల
ఏది ప్రశ్న, ఏది ఉప ప్రశ్న , ప్రశ్న ఏది? అనే సందేహం చాలా సార్లు వచ్చింది.

అయినప్పటికీ చాలా మంది విద్యార్థులు మరియు టీచర్లకు ఈ ప్రశ్న పత్రం సులభంగా అనిపించినది.

దీనికి బహుశా ప్రశ్న కేటాయింపు కారణం అయిఉండవచ్చు.

ఎక్కువ భాగం ప్రశ్నలు పాఠాల చివర ఉన్న అభ్యాసం నుండి వచ్చి ఉండడం జరిగినది.

ప్రశ్నల సంఖ్య : **51, 4, 5, 7, 8, 9, 11, 13 ……………**
ఈ ప్రశ్నలలో వ్రాయడానికి వీలైన, పాఠాల చివర ఉన్న ప్రశ్నలు నేరుగా రావడం వల్ల వాటిని చదువుకున్న విద్యార్థులకు సులభంగా అనిపిస్తుంది.

అలాగే మిగిలిన ప్రశ్నలు అవగాహన పరంగా సులభంగా ఉండడం వల్ల ప్రశ్న పత్రం తేలికగా ఉన్నట్లు కొందరికీ,
ఫరవాలేదు అన్నట్లు కొందరికీ అనిపించింది.

అయితే
బిట్ పేపర్ పేపర్ చూడగానే చాలా మంది విద్యార్థులు తెల్లముఖం వేశారు. అవి అవగాహన పరంగా మంచి ప్రశ్నలే అయినప్పటికీ, వాటిని అడిగిన తీరు సాధారణ ప్రశ్నల తీరుకు భిన్నంగా ఉండడం వల్ల తెలివిగల పిల్లలు, టాలెంట్ టెస్టులు వ్రాయగలిగే పిల్లలు సులభంగా ఆ సరళిని అర్థం చేసుకోగలరు కానీ ప్రభుత్వ పాఠశాలలో ఉండే సగం మంది విద్యార్థులకు ఇవ్వబడిన వాక్యాలు సత్యమో అసత్యమో తెలిసినా ఏ విధంగా వాటిని సమన్వయం చేసుకొని సమాధానాలు గుర్తించాలో తెలియక అయోమయానికి గురయ్యారు.

ఇటువంటి ప్రశ్నలు విద్యార్థులకు అవసరమే కానీ క్రొత్తగా ఇవ్వడం, గతంలో ఎప్పుడూ ఇలాంటి సరళిలో ప్రశ్నలు ఇవ్వక పోవడం,
అందునా ఒకే సారి బహుళ అంశాలు గల బహుళైచ్ఛిక సమాధాన ప్రశ్నలను **20** కి గాను **8** ప్రశ్నలను భిన్నంగా ఇవ్వడం.

# సంతోషం.

**ప్రభుత్వ పాఠశాలలో ఉండే అందరు విద్యార్థులను దృష్టిలో ఉంచుకునేలా ప్రశ్న పత్రం ఇవ్వాలంటే కనీసం సగం ప్రశ్నలనైనా కొన్ని ముఖ్యమైనవని చెప్పబడే భావనల నుండి ఇస్తే బావుంటుందేమో! అని భావన.**

**ఈ ప్రశ్నా పత్రంలో 60 శాతం ప్రశ్నలు నేరుగా ఇవ్వడం వల్ల విద్యార్థులకు లాభిస్తుందనే చెప్పుకోవచ్చు.**

## ప్రశ్నా పత్రం తయారు చేసిన ఉపాధ్యాయులకు ధన్యవాదములు.

**ఈ పేపర్ ను బట్టి రాబోవు సంవత్సరాలలో ఎలాంటి ప్రశ్నలు రావచ్చో అంచనా వేసి, విద్యార్థులను తయారు చేయడంలో , సిసిఇ విధానమును అవగాహన కలిగించుకోవడంలో కృతకృత్యులము కాగలమని భావిస్తున్నాము.**

**NAGA MURTHY- 9441786635**
**Contact at : nagamurthysir@gmail.com**
**Visit at : nagamurthy.weebly.com**

# <u>మరో ముఖ్యమైన విషయం</u>

## <u>మనవి</u>

ప్రశ్న పత్రం విద్యార్థుల స్థాయిని అంచనా వేసేదిగా ఉండాలి గానీ వారి ఐ.క్యూ. ని కనిపెట్టేదిగా ఉండకూడదు.

ఈ ఎగ్జామ్స్ కేవలం కామన్ ఎగ్జామ్స్ (పబ్లిక్ ఎగ్జామ్స్) అని దృష్టిలో ఉంచుకుని ప్రశ్నలను రూపొందించాలనే తప్ప, టాలెంట్ టెస్ట్ లకు ప్రశ్నలు తయారు చేసేట్లుగా ఉండరాదు.

ప్రశ్న పత్రం ఉపాధ్యాయుని (తయారు చేసిన) ప్రతిభకు పట్టం కట్టేదిగా ఉండరాదు. అది విద్యార్థుల స్థాయిలో ఉండాలి. ఉపాధ్యాయులు ఎగ్జామ్స్‌కు విద్యార్థులను తయారు చేయించడంలో ప్రశ్నలను తారుమారు చేసి, ఇంటర్‌నెట్‌ల నుండి వెదికి, కఠిన ప్రశ్నలను రూపొందించి ఉపయోగించవచ్చు కానీ

కామన్‌గా రూపొందించే ప్రశ్న పత్రాలను ప్రభుత్వ పాఠశాలలలో ఉండే అన్ని స్థాయిల విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని తయారు చేయాలని మరువరాదు.

విద్యా హక్కు చట్టం ప్రకారం ఏ విద్యార్హతలు లేకుండా నేరుగా 8 వ తరగతిలో చేరిన విద్యార్థి సైతం కృతకృత్యుడు కావాలి.

లేదా డ్రాపవుట్ అయినట్లు. (ఆ ఇబ్బంది లేనప్పటికీ)

అలాంటపుడు 35% శాతం మార్కులు ఆ విద్యార్థి సాధించవలెనంటే కనీసం 50% మార్కులకు సులభమైన ప్రశ్నలు ఇవ్వడం సమంజసం.

ఇక తెలివి గల వారి తెలివిని (ఐ.క్యూ. ను కాదు) పరిశీలించడానికి ఒక 20% ప్రశ్నలను ఇస్తే సరిపోతుంది.

మిగిలిన 30% ప్రశ్నలు మధ్యస్థంగా ఉండే విధంగా ప్రశ్నలను ఇస్తే సరిపోతుంది.

దయచేసి ఇటువంటి అభిప్రాయాలను సహృదయంతో, స్ఫూర్తిగా తీసుకుని ముున్ముందు కాలంలో పేపర్ సెట్టర్స్‌గా వ్యవహరించే ఉపాధ్యాయ మిత్రులు ఈ ప్రశ్నా పత్రం లాగానే ముందుగా ఒక నమూనా తయారు చేసుకుని, పాఠాల వారీగా కొన్ని భావనలను ఎంపిక చేసుకుని అన్ని పాఠాలకు తగు ప్రాధాన్యత లభించే విధంగా మరియు విభిన్న భావనల మీద ప్రశ్నలను విద్యార్థుల స్థాయిలో , అవగాహన మరియు వివేచనాత్మక ప్రశ్నలను ఇవ్వడం ద్వారా సామర్థ్యాలకు అనుగుణంగా మంచి ప్రశ్న పత్రం రూపొందించగలరు.

(ఆదర్శవంతమైన ప్రశ్న పత్రం రూపొందించినప్పటికీ – నలుగురూ నాలుగు రకాలుగా చెప్పుకుంటారు. సకారాత్మకంగా స్వీకరొంచవలసిందిగా మనవి.)

**<u>NOT ONLY TEXT BOOK MAY CHILD FRIENDLY</u>**

**<u>BUT ALSO QUESTION PAPER SHOULD BE CHILD FRIENDLY</u>**

**NAGA MURTHY- 9441786635**
**Contact at : nagamurthysir@gmail.com**
**Visit at : nagamurthy.weebly.com**